# బెల్లంపల్లి అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 25**

బెల్లంపల్లి పట్టణంలో మున్సిపల్ వార్డుల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ శక్తి వంచన లేకుండా నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధికి పాటుపడుతున్నారని 33 వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు బండి రాము, బండి లక్ష్మణ్, మేకల శ్రీనివాస్ లు అన్నారు. ఆదివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాంనగర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ 2 కోట్ల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వినోద్ కు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ వార్డులో రూ 15 లక్షల నిధులను రోడ్డు, డ్రైనేజీ పనులకు మంజూరు చేశారని సంతోషం వ్యక్తం చేశారు. వార్డులో ఇప్పటికే 25 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశారని, వాటి నిర్మాణాలు కూడా వేగంగా కొనసాగుతున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ గృహాలు రాని అర్హులు నిరాశకు గురికా వద్దని, రెండవ దఫా లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా చూస్తామని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. బెల్లంపల్లి పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నట్లు చెప్పారు. రూ 2 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి కృషి చేయడంతో పాటు, గతంలో నిరుద్యోగులకు మెగా జాబ్ మేళా నిర్వహించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ప్రజలు నిరాజనాలు పడుతున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ గృహాలను అవకతవకలకు చోటు లేకుండా మంజూరు చేస్తున్నారని తెలిపారు. 28 వ వార్డు కాంగ్రెస్ నాయకులు రామగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ వార్డులో 25 ఇందిరమ్మ గృహాలు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ గృహాలు మంజూరు కానీ అర్హులకు కూడా త్వరలోనే మంజూరయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. 31 వ వార్డు నాయకులు లెంకల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో రూ 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ తో పాటు ప్రజల చిరకాల కోరిక అయిన రాంనగర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషిచేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు. తన వార్డులో 25 ఇందిరమ్మ గృహాలు కేటాయించడంతోపాటు రూ 10 లక్షల నిధులను రోడ్డు, డ్రైనేజీ పనులకు మంజూరు చేసిన ఎమ్మెల్యే వినోద్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుణ్ వాల్మీకి, గొడుగు రఘు లు పాల్గొన్నారు.




# సమ్మక్క సారలమ్మ జాతరకు సిద్ధమైన పాలవాగు తీరం

**- అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన సింగరేణి యజమాన్యం - ఈనెల 28 నుండి జాతర ప్రారంభం**




**జనోదయ,మందమర్రి ,జనవరి 25:** ప్రతి రెండు సంవత్సరాలకొక సారి మాఘశుద్ధ పౌర్ణమి రోజున నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర
లో భక్తుల సౌకర్యార్థం సింగరేణి యాజమాన్యం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా జాతరకు ఆర్కే 1ఎ గని సమీపంలోని పాలవాగు తీరం సిద్ధం అయింది. వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం ఏరియా పరిధిలోని ఆర్కే 1ఎ గని అటవీ ప్రాంతంలోని పాలవాగు వద్దనున్న సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జాతరకు సంబందించిన అన్ని ఏర్పాట్లు సింగరేణి అధికారులు పూర్తి చేయగా ఈనెల 28 బుధవారం నుండి జాతర ప్రారంభం కానుంది. జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిచేశారు. భక్తులకు జాతర ప్రాంగణంలో స్నానఘట్టాలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, వైద్య సేవలు, వంటి అత్యవసర సదుపాయాలను ఏర్పాటు చేశారు. బుధవారం సారాలమ్మను గద్దెలపై ప్రతిష్టించనుండడంతో మహాజాతర ఘట్టం ప్రారంభమవుతుంది. గురువారం సమ్మక్కను గద్దెల పైకి తీసుకురావడం, శుక్రవారం మొక్కు బడులు చెల్లించడంతో మూడు రోజుల పాటు జాతరను వైభవంగా జరుపుకుంటారు. జాతరకు పట్టణం లోని ప్రజలే కాకుండా, మండలం లోని పలు గ్రామాల ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటారు. ఈసారి నిర్వహించనున్న జాతరకు సుమారు లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అధికారుల అంచనాలకనుగుణంగా జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించే పనుల్లో అధికారులు గత 15 రోజులుగా జాతర ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. భక్తుల రద్దీ కనుగుణంగా ఏర్పాట్లు చేయడంతో పాటు స్నాన ఘట్టాలు, మూడు రోజుల పాటు జాతరలో నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీటి సౌకర్యం, కల్పించడంతో పాటు శానిటేషన్ ముమ్మరంగా చేపట్టడం వంటి ఏర్పాట్లు సింగరేణి యాజమాన్యం పూర్తి చేసింది. సమ్మక్క సారలమ్మ గద్దెలకు రంగులు వేసి , రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పూర్తిగా అటవీ ప్రాంతంలో నిర్వహించనున్న జాతరలో మూడు రోజులపాటు భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఇక్కడ అటవీ ప్రాంతంలోనే తాత్కాలిక గుడారాలను వేసుకొని జాతర ప్రాంగణంలో బస చేయడం జరుగుతుంది. రాత్రి వేళలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాంగణం చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి నిరంతరం విద్యుత్ వెలుగులు అందించేందుకు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

**రహదారులు సిద్ధం**

మూడు రోజుల్లో జాతర ప్రారంభం కన్నుండగా భక్తులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నేరుగా జాతర వరకు భక్తులు సులువుగా చేరుకునేలా రహదారులను సిద్ధం చేశారు. జాతర ప్రాంగణాన్ని చేరుకునే రెండు దారుల్లో తాత్కాలిక రోడ్లను ఏర్పాటు చేయడంతో పాటు దుమ్ము , ధూళి రాకుండా నీటితో క్యూరింగ్ చేపట్టారు. ముందమర్రి నుండి వచ్చే భక్తుల కోసం పాలవాగుపై పైపులతో తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసి రహదారిపై నున్న గుంతలను పూడ్చి దుమ్ము దూళి రాకుండా నిరంతరం నీటిని చల్లుతూ రహదారి వెంట వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

**సిద్ధమైన దుకాణాలు**

జాతరను పురస్కరించుకొని వివిధ దుకాణాలు ఏర్పాటు కోసం సింగరేణి యాజమాన్యం ఇటీవల వేలంపాటలు నిర్వహించగా, దుకాణాలు దక్కించుకున్న యజమానులు భక్తులకు అనుగుణంగా దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే జాతరలో మాంసం, కోళ్లు ,మద్యం, కొబ్బరి కాయలు, బెల్లం లది క్రియాశీలం కాగా అందుకు తగ్గట్లుగా దుకాణాల ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

జాతర సందర్భంగా వచ్చే భక్తులకు, మూడు రోజులపాటు గుడారాలలో ఉండే ప్రజలకు వినోదాన్ని కలిగించేందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేకంగా వేదికను సిద్ధం చేసింది మూడు రోజులపాటు భక్తులను అలరించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు యజమాన్యం పూర్తి ఏర్పాట్లు చేస్తుంది.

**సీసీ కెమెరాల పర్యవేక్షణలో**

మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జాతర ప్రాంగణంలో, గద్దెల వద్ద, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించే విధంగా తగిన ఏర్పాటు చేస్తున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుంది. మూడు రోజులపాటు జరగనున్న జాతర ప్రశాంతంగా జరిగేలా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు 'ప్రజాసేవ' చేయూత

**జనోదయ మందమర్రి జనవరి 25:**

అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న మహిళ దీనస్థితిని తెలుసుకొని వారికి అండగా నిలిచిమానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణం లోని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు. పట్టణానికి చెందిన షాబెర ఆరోగ్య సమస్యతో మందులకు, వైద్య ఖర్చులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందిగా ఉందని స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సంస్థకు సమాచారం అందించగా స్పందించిన సభ్యులు ఆదివారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజిమొద్దీన్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళ వైద్య ఖర్చులకు తమ వంతుగా దాతల సహకారం తో ఆర్థిక సహాయం అందించ డం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే పట్టణ పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలు, వృద్ధులు అత్యవసర సేవల కోసం తమ సంస్థను సంప్రదిస్తే సంస్థ పరంగా వారిని ఆదుకొని అండగా నిలుస్తామన్నారు. ఈ సందర్భంగా వృద్ధ మహిళ వైద్య ఖర్చులకు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసిన బుదారపు ఉదయ్ కిరణ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభు దేవ్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, సభ్యులు ఎండి జావిద్ పాషా, చరణ్, రాము పాల్గొన్నారు.



# గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**జనోదయ బెల్లంపల్లి జనవరి 25**



బెల్లంపల్లి మండలంలోని పెరిక పల్లి గ్రామంలో ఆదివారం రూ 10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ సమాఖ్య సంఘ భవనం నిర్మాణ పనులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినుభూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామైక్య సంఘాల భవనాల నిర్మాణం ద్వారా మహిళా సంఘాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. తద్వారా ఉపాధి కార్యక్రమాలు విస్తరించే అవకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కారుకూరి రాంచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్ నాతరి స్వామి, స్థానిక సర్పంచ్ సాయికుమార్, ఎంపీడీవో మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగతి సత్యనారాయణ, ఐకెపి ఏపీఎం విజయలక్ష్మి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**.. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్-లాంచనంగా కన్నెపల్లి నూతన పి హెచ్ సి భవనం ప్రారంభం**

జనోదయ, బెల్లంపల్లి, జనవరి 25:

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన అధునాతన వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలో రూ 1.50 కోట్ల నిధులతో నూతనంగా పూర్తిచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని చెప్పారు. ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉంటే చిన్న చిన్న వ్యాధులకు స్థానికంగానే మెరుగైన వైద్యం అందే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజల ఆరోగ్యం భద్రత కోసం అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా చిన్నారులకు వేసే వ్యాక్సినేషన్ టీకాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అనిత, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధాకర్ నాయక్ ,మాజీ ఎంపీపీ మాధవరపు సృజన నర్సింగరావు, భీమిని పీహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ అనిల్, డాక్టర్ నిర్మల, కన్నెపల్లి ఇన్చార్జి వైద్యురాలు డాక్టర్ శ్రీవిద్య, జిల్లా ప్రోగ్రాం అధికారి ప్రశాంతి,సిహెచ్ఓ లు జలపతి, సత్యనారాయణ, భీమిని హెల్త్ సూపర్వైజర్ మానసాని ఇందిర తో పాటు భీమిని, కన్నెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రెగ్యులర్, సెకండ్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

